దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

ఉచితము

శక్తివంతమైన 4 బ్యాండ్ ఆల్ వరల్డ్ "బెరి - నేషనల్" ట్రాన్సిస్టర్ నెలకు రు. 5/- వంతున వాయిదాల చెల్లింపుపై



ఇపుడు లభించును. ధర రు. 195/- 2యేండ్ల గ్యారంటీ. ప్రతి సెట్టుతో ఒక ప్రత్యేక బహుమతి. ఆర్డరు ఇంగ్లీషులో లేక హిందీలో పంపండి.

LITZ AGENCIES (APM)
Post Box No. 1267,
Delhi-6.

ఫ్రెంచి భాష

పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనండి. వివరములకు అడ్మిషన్ ఫారముకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.

Principal,
IMPERIAL INSTITUTES(A.P.W.)
Doriwalan, DELHI-110005.

దేవి పిల్స్ REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టకు

SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS: SEENU & CO., MADRAS-21

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది
బెణుకులు, కండరాల నొప్పి, వళ్లునొప్పి, తలనొప్పి, జలుబులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదా చేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. • అమృతాంజన్ లిమిటెడ్

AM/7573

రివ్వుమనే గాలి. ఎముకలు కొరుక్కుతినే చలిగాలి. అదృశ్యంగా అలలు అలలుగా హస్తాలు చాపుతూ యింకా యింకా ఎన్నో పొదివి అదుముకోవాలని ఉబలాట పడే శీతలపు గాలి ఒళ్లు జలదరిస్తోంది.

అలవోకగా స్పృశిస్తోంది చలిచలిగాలి. వెచ్చదనం కోసం అర్రులు చాస్తోంది. సిగ్గూ ఎగ్గూ లేక విచ్చలవిడిగా తిరుగుతోంది ఈదురుగాలి. చెవుల్లో సూదుల్లా పొడుస్తోంది. కోనిఫర్ అరణ్యాలలో, కులూ లోయల్లో ఎల్లాంటి చలిగాలి కొడుతుందో తెలియదు. యిక్కడే యిలావుందే?! అనుకున్నాడు శివయ్య. చలిగాలిని శాపనార్థాలు పెట్టాడు. మళ్లా ఆలోచించసాగాడు. 'అది సరేగాని గాలిలో యింతటి విచిత్రమైన సవ్వడి ఎలా పుట్టుకొస్తుందో చెప్మా! ఎవరో లీలగా గుసగుసలు పోతున్నట్లు – దూరాన ఎవరో ఎలుగెత్తి పిలుస్తున్నట్లు – ఎవరో ఆప్యాయంగా భుజాలపై చేతులువేసి ఒళ్ళంతా స్పృశించినట్లు – ఏదో అనుభూతి, ఏదో ఆవేదన – ఏమిటిది? ఏమిటిది? అది శరీరానిదేనా? ఆత్మది కూడానా?

దూరంగా చీకట్లో సముద్రం కెరటాల హోరు. ఒడ్డుకొచ్చి కొట్టుకుంటూ అలలు. ఆలోచనలను రేకెత్తిస్తున్నాయి. "ఎన్నాళ్లీ ఒంటరి బతుకు శివయ్యా! అంటున్నాయా? ఏమో! అదిగో! ముదిరపోతున్న చీకట్ల నుండి ఏదో వెలుగు రేకలు నాలుగైదుగా పొడుచుకొస్తున్నాయి. ఆ వెలుగు చుట్టూ వలయాలు వలయాలుగా మంచు పొరలు తెరలు తెరలుగా వాయువీధుల్లో వ్యాపించి వెలుగుకి అడ్డం వస్తున్నాయి కాబోలు ఒకసారి కన్పించి మరోసారి కన్పించడంలేదా వెలుగు! అది నడి సముద్రంలో ఎత్తైన స్తంభం పైన అమర్చిన దీపం కాబోలు! దారి తప్పిన ఓడలకు, పడవలకు దారిచూపే దీపం అయి ఉంటుందది. సముద్రం అలలు ఆ స్తంభానికి కొట్టుకొంటున్న ధ్వని. దానితో పాటు గాలిలో వీటితోబాటెగిరే పెద్ద పెద్ద చేపల ధ్వనులు. నీటి తుంపురులు మంచు తెరల్లో శీతల వాయువులో కలసి మరింత చలి పుట్టిస్తున్నాయి." అనుకున్నాడు శివయ్య పళ్లు పటపట మనిపిస్తూ.

వెంటనే శివయ్యకు చిన్ననాటి సంఘటన ఒకటి గుర్తుకొచ్చింది. ఎప్పుడో చిన్నప్పుడు



ఏకాంతం

ముదివేడు ప్రభాకరరావు

తాను మేనమామ ఊరెళ్ళినప్పుడు సముద్ర తీరానికెళ్ళాడు. తాను, మేనమామ, ఆయన కూతురు పార్వతి. తామిద్దరూ కాస్త ముందు నడుస్తున్నారు. మేనమామకు స్నేహితు డెవరో తగిలాడులాగుంది. వెనకబడ్డాడు.

ఇంతలో సముద్రం కలగుండు పడినట్లు కోటానుకోట్ల పాముపుట్టలు పగిలి పాములన్నీ తల్లడిల్లి పెల్లుబికి పోయినట్లు వాటి వెక్కసమైన బుసబుస ధ్వనులన్నీ కలసి ఒక్కసారి రోదసిలో ప్రతిధ్వనించినట్లు ఒక పెద్ద కెరటం ఓ తాబేలును ఒడ్డుకు తోసి వేసింది. తామిద్దరూ ఒడ్డు మీద నిల్చో నున్నారు. ఎప్పటికప్పుడు ఆ తాబేలు సముద్ర గర్భంలో .తలదాచుకోవాలనుకొన్నా ఆ సముద్రం దానిని తనలో యిముడనీయడం లేదు. ఏదో ఓ పెద్ద అలజడి పుట్టించి ఓ కెరటంసాయంతో ఆ తాబేలును అమాంతం తీసుకొచ్చి ఒడ్డుపైకి గిరవాటు వేస్తోంది. తాబేలు మళ్లీ గునగున నడుస్తూ సముద్రం వైపుకే దారితీస్తోంది. ఎన్నిసార్లిలా జరిగిందో తెలియదు. అదిగో కెరటం తాబేలును ఒడ్డుకు తోస్తోంది. ఇంతలో పార్వతి కుతూహలంగా దాన్ని పట్టుకోవడానికి ప్రయత్నిస్తోంది.

'వద్దు. పార్వతీ. వద్దు. పాపం! దాన్ని వదిలేయ్' అన్నాడు తాను.

'ఊహు నే దీన్ని వదలను. పట్టుకోవాల్సిందే' అంది పార్వతి.

''పాపం! దానికి సముద్రంలోకి వెళ్లాలని వుంది పార్వతీ వదిలేయ్ దాన్ని''

''అయితే సముద్రం దాన్ని నా కాళ్ల దగ్గరకు తోస్తోందే. అదినాకే, దీన్ని నేనింటికి తీసుకెళ్తాను'' అని పార్వతి ముందుకురికింది.

''పార్వతీ! దయచేసి వదిలేయ్ పార్వతీ! దాని దారిన దాన్ని పోనీయ్''

''నీకెందుకు దీనిమీదింత దయ! మా యింటికి తీసుకెళ్లి రోజూ నేను దీన్తో ఆడుకొంటాను'' అంది పార్వతి.

ఆ దురదృష్టపు తాబేలు ఎన్నిసార్లు తానడ్డుకొన్నా మళ్లీ మళ్లీ ఒడ్డుకే చేరి పట్టుబడిపోయి పార్వతి ఒడిచేరి చివరకి వాళ్లిల్లు చేరింది. ఆ రోజంతా ఎందుకో తన మనస్సు మనస్సులోలేదు. తాబేలుని తీసుకెళ్లి తిరిగి సముద్రంలో విసిరివేయాలని పించింది. ఆ రాత్రంతా తనకు నిదుర పట్టలేదు. చివరికి తన ఊరెళ్లిపోయాడు అక్కడ ఉండలేక. తరువాత ఎప్పుడో తెలిసింది. ఓసారి పార్వతి తాబేలును బావి గట్టుపై పెట్టి ఆడుకొంటూండగా అది కాస్త జారి బావిలో పడి పోయిందని. 'హమ్మయ్య' అనుకొన్నాడు ఆనాడు అప్రయత్నంగా. నిట్టూర్పు వచ్చింది తెలియకుండానే.

''అవును...తనకూ ఆ తాబేలుకూ ఏమిటి సంబంధం? పార్వతి అన్నట్లుగా తానెందుకు దానిపై అంతగా జాలిపడాలి? ఆ తాబేలు లాంటి వాడా తాను. ఏమో! కావచ్చు. కాకపోవచ్చు''

ఇంతలో ఎవరో 'శివయ్యా! ఓయ్! శివయ్యా! ఓహో శివయ్యా' అంటూ తలుపు పెద్దగా తట్టే చప్పుడు. వచ్చారు ఎవరో. ఎవరో వచ్చారు. ఎవరబ్బా యీ చలిగాలిలో ఈ అర్ధరాత్రిలో యీ ఊరి బయట పదిమైళ్ల దూరానికి అడ్డంగా పడి

నడిచివచ్చి తనకోసం అందులో తనలాంటి అనామకుడి కోసం యింత హడావుడిగా యింత బాగా పిలిచేదెవరబ్బా. ఎవరై యుండొచ్చు. అనుకొనేటంతలో మళ్ళీ ఇంకో సారి అదేపిలుపు. అదే చప్పుడు. "ఓ శివయ్యా!

ఏకాంతం

ఓహో శివయ్యా!"

"అహ. తన చెవులు సరిగ్గా పని చేస్తున్నాయా అని. లేకపోతే తానను కొన్న మాటలు విని ఏద్తైనా గాలీ గీలీ అంటోందా? కొంపతీసి నిజంగానే ఏ దయ్యమో గియ్యమో కాదుకదా? కాకుంటే యింత ఆర్భాటంగా అట్టహాసంగా తన్నెవరూ పుట్టి బుద్దెరిగి పిల్చినట్లు గుర్తులేదు సరికదా అన

ఊరవతల వాటర్ మిషన్ దగ్గర ఎప్పుడో రో జుకో రెండో మూడో రైలింజన్లు వచ్చి నీళ్ళు నింపుకుపోయే ఆ శ్మశానంలాంటి పూరిగుడెసె ఉండే చోటికి ఎవరయ్యా అంత పనిగట్టుకొని వచ్చి తన్ను పిలిచేది? ఏదీ చూద్దాం? తీయ్ తలుపు అని లోపల అనుకొంటూ శివయ్య మంచం నుండి కిందికి దిగాడు. శివయ్య మెల్లగా అడుగుల్లో అడుగులు వేస్తూ నడిచాడు. ఎందుకైనా మంచిదని చేతికో కర్రలాంతరు తీసుకొన్నాడు శివయ్య తలుపు చప్పుడు కాకుండా గొళ్ళెం తీసాడు. తలుపు తెరిచాడు శివయ్య. అంతే. ఛెళ్ళుమని చాచి చెంపపెట్టు పెట్టినట్టు, ఓ పెద్ద తిమింగలం సముద్రంలో బలమైన తోకతో నీటిని కోలాహలం చేసినట్లు బర్రుమని ఈదురుగాలి కొట్టింది. వంద కత్తులు ఒక్కసారి శరీరంలో దిగవేసినట్లయింది..

'ఏదీ ఎవరూ కనపడరేం' అనుకొంటున్నారు శివయ్య లోపల ఎవరో. దీని దుంపతెగ! ఇదేదో గాలిచేష్టలే సుమా! కాకుంటే తన చేతిలోని దీపం సముద్ర మధ్యంలో పారేసినా ఎంచక్కా వెలిగేది, తలుపు తెరిచీ తెరవక ముందే ఠపీమని ఆరిపోయిందే. దీని తస్సాగొయ్యా! ఇదేదో గాలి సంబంధమైన వ్యవహారమేనురోయ్'అనుకోవడమే తరువాయి అంతే తలుపులు మూతపడ్డాయి. వెంటనే శివయ్య శరీరం కుక్కిమంచంలో ముడుక్కొంది. ఒళ్లంతా వేయి కాళ్ల జెర్రిపాకినట్లయింది శివయ్యకు. ఇదంతా తానే చేస్తున్నాడా? ఎవరైనా చేయిస్తున్నారా? తానేం దడుసుకోలేదు కదా! చలీ జ్వరం రాదుకదా తనకు? అనుకొన్నాడు శివయ్య గజగజ వణుకుతూ.

అప్పుడెందుకో శివయ్యకు నాయనమ్మ చలిగాలి మీద చేసిన ప్రసంగం గుర్తుకొచ్చింది. నాయనమ్మ అంటూండేది కదా! 'అబ్బబ్బా! ఏం చలి గాలిరా శివయ్యా! శివశివామంటూ శివనామం జపిస్తున్నట్లు. చెట్లకింద ఎండి రాలిపోయి గలగల్లాడుతున్న ఆకుల మధ్య గోధుమవన్నె త్రాచులు స్పర్శన పాకిపోయినట్లు, పడగెత్తిన త్రాచుపాములు బుస్సుమని తల నేలకేసి కొట్టినట్లు చెన్నపట్నంలో తుస్సుమని బస్సులు దూసుకు పోయినట్లుందిరా'అని:

నాయనమ్మ యింకోమాట కూడా ఎప్పుడూ అంటుండేది. ''శిశిరం దాట్నాలా సిన్నోడా! ఈ సలిగాలి 'శివ శివా' మంటూ యాడికో పరుగులు తీస్తాయి. అందుకేరా నీకుశివయ్యని పేరెట్టింది. ఇప్పుడు అగ్గి దేముడు కూడ ముసిలాడిలా వణుకుతాడురా వాయుదేముడి ముందు''అని.

అప్పుడు తానన్నాడు గదా! ''అట్టాగైతే నాయనమ్మా! అందరికంటే శివయ్య దేముడు పెద్దోడా?''అని.

''మా నాయనే ఎంత తెలివో మానాయనకి! అవునే బుజ్జికొండా'' అంది నాయనమ్మ బుగ్గలు నిమురుతూ.

''అవును. అదంతా తన కిప్పుడెందుకు జ్ఞాపకం వస్తున్నట్లు?'' అనుకొన్నాడు. శివయ్యకు నిద్ర పట్టలేదు. నిద్రమత్తు కాస్త వదిలింది. మంచం మీద లేచి కూర్చున్నాడు. దుప్పటి ఇంకా వదలడానికి మనసు రాలేదు. ఇంకాసేపటికి ఓ రైలింజన్ రావాలి. దానికి దాహమంటే దాహం కాదు. దాని కుండేది కడుపో చెరువో తెలియదు. అయితే అదొస్తే ఒక లాభం తనకు. అదేమంటే యింజన్ డ్రైవరు మరిడయ్య కాలిపోయిన రాక్షసిబొగ్గు నంతా కిందికి తోసేస్తాడు. బాగా సల సల కాగుతున్న నీళ్ల ఎక్కువైపోతే తనకెంత కావాల్నో అంత బొక్కెన్లో నింపుతాడు. మిగిలింది క్రిందికి వదిలేస్తాడు. ఆపైన తానేం చేయాలి? తన కెలాగూ నిదుర పట్టదు. వాళ్ళు యింజనుకు కొత్త నీళ్ళు నింపుకొనేంతవరకు ఆ పనివాళ్లతో పిచ్చాపాటీ పెట్టుకోవటం! ఆ యింజను గాడీ వెనక్కి వెళ్తానే కుంపట్లో ఆ రాక్షసి బొగ్గు కణికల్ని తీసుకొచ్చి వెచ్చగా చలి కాచుకోవడం. వేణ్ణీళ్ల ఎలాగూ ఉన్నాయి కాబట్టి అవి చల్లారిపోకముందే కాలకృత్యాలు తీర్చుకోవటం కానిచ్చి యింతలో, ఎలాగూ తెల్లారుతుంది. ఇంకో రైలింజన్ వస్తుంది. వాడొస్తే తనకు సంతోషం. ఎందుకంటే స్టేషన్ హోటలు నుంచీ వాడు వేడి వేడి యిడ్డెన్లు, ఓ చెంబులో కాఫీ పట్టుకొస్తాడు.

అవి అవురావురుమని తినటం, ఆ వేడి కాఫీ గొంతులో పోసుకొంటే అప్పటికి ప్రాణం లేచి వస్తుంది. ఈ తతంగం కానిచ్చిన తర్వాతనే యిహ వాడితో మాటలు పలుకులు. అంతకు ముందు వాడు అరిచి గీపెట్టుకున్నా ఉలికేది లేదు పలికేది లేదు. వాడి పని ముందా? తన పని ముందా?

తాను రాత్రింబవళ్లు ఎందుక్కాచుకోవటం యిక్కడ? వచ్చిపోయే రైలింజన్‌లకి నీళ్లు నింపటం కోసం. అది తన ఉద్యోగం! తనకేం పెళ్లామా? బిడ్డలా? ఒంటిగాడు. తాను కడుపులో పడుతూనే నాయన పోయాడు. నేలమీదపడి ఏడ్చే ఏడ్పులోనే అమ్మ చావుకూ ఏడ్చేశాడు. నాయనమ్మ కళ్లలో వత్తేసుకొని పెంచింది. 'ముండ పెంచిన బిడ్డ ముక్కుతాడు లేని ఆబోతు' అంటుందిరా లోకం అని నాయనమ్మ మాటి మాటికి హెచ్చరించేది. తన స్కూలు చదులౌతూనే ఆమె కాస్తా కన్ను మూసింది. తాను ఏకాకి అయ్యాడు. ఓ మేనమామ పేరుకైతే ఉన్నాడు గాని వంగతోటలో మామా అనకూడదు. ఎవళ్ల బతుకులు వాళ్ల బతుకుతున్నారు ఎవరి కెవరు ఈ ప్రపంచంలో! అనుకొన్నాడు. కానీ అది మంచి గుణపాఠమే తనకు.

ఎలాగో ఏడాది తిరక్కముందే ఉమాపతి గారు తనకీ పని యిప్పించారు. ఇదారేళ్ల యింది తానీ ఉద్యోగంలో చేరి. వచ్చిన

యింజన్ల కాలే కడుపులకు చన్నీళ్లు నింపితే అది తన కడుపు నింపుతుంది. తన బతుకు వల్లగా గడుస్తుంది,

ఇంతలో రైలుపట్టాలు దడ దడ లాడిస్తూ రైలింజన్ వచ్చేసింది, "ఓయ్! శివయ్యో! యింకా తొంగున్నావేంటెహె! లెగు! లెగు! బేగిరం లగెత్తాలె బండి! ఈతలికే సానానేటయింది! టేసన్ అయ్యోరు కోప్పడతుండారో" అంటున్నాడు డ్రైవరు మరిడయ్య.

"ఆఁ ఆఁ వస్తున్నా ఉండయ్యా మరిడయ్యా! మారెమ్మలాగా దూసుకొస్తావ్ అంతట్లో పోవాలంటావ్ ఎలా నీతో" అంటూ

ఏకాంతం

నీళ్ల పంపు వదిలాడు శివయ్య.

"ఆర్నీ తస్సాగొయ్యా! నీ వుద్దేగమంటే వుద్దేగమయ్యా శివయ్యో! కాల్మీద కాలెట్టుకొని కూసునే వుద్దేగం. రాజులికి కూడా సిక్కదనుకో! శివయ్య దేముడు గంగమ్మని తల మీదెట్టుకొన్నాట! అట్టాగా మన శివయ్య పైనించి పంపుతో వొదుల్తేనే మన యింజన్కి నీళ్లు. నేకుంటే మన బండెట్టా నడుస్తాదంట!" అన్నాడు మరిడయ్య బీడీ దమ్ము లాగుతూ.

"నీ హాస్యాలకేం లే మరిడయ్యా! అదిసరే గాని యింతకీ ఏమిటి విశేషాలు!" అన్నాడు శివయ్య కుతూహలంగా.

"ఆఁ యిసేసాలు మాకేం తెలుస్తాయి శివయ్యో. మేమేఁ నీకిమల్లే ఇసుకూల్లో సదుఫకొన్నావాఁయేంటి. అద్సరేగానీ శివయ్యో ఓ రగస్యం! యీడ నీ·కాడికి సుక్కలేవైనా వస్తయ్యా ఏహె! నా రంగ! నీవు యీడికి రాకముఁదు నజీరు వుండే వోడులే! నా సామి రంగ. రోజుకో పిట్టరుసి సూపే వోడంట. నా కదంతా వొర్ణించి వొర్ణించి సెప్పేవోడులే! నిజమేనా శివయ్యో!" అన్నాడు మరిడయ్య ఉబ్బితబ్బిబ్బవుతూ.

"నే నట్లాంటి వాణ్ణయితే మరిడయ్యా! ఇవాల్టికి నే నొచ్చి ఐదారేళ్లయింది కదా! అజాపజాలేకుండా పోయేవాణ్ణి! నీవే అంటూంటావుగా నేను యిక్కడికి వచ్చిన తర్వాత గుళ్లో నందిలా బలిశానని" అన్నాడు శివయ్య.

'అవునవును నిజమే మరి—మరి నీ కట్టాంటోళ్లు సిక్కలేదంటావా? " అన్నాడు మరిడయ్య మెడ నిక్కించి.

"ఆఁ అంతా వచ్చారు. వచ్చిన దారినే పోయారుకూడ" అన్నాడు శివయ్య నిర్లిప్తంగా

"ఎట్టా ఎట్టా కాస్త యివరించి సెప్పయ్యా బాబూ" అన్నాడు మరిడయ్య.

'ఈ బోర్డులో ఏమి రాసి వుందో చెప్పాకో చూద్దాం' అన్నాడు శివయ్య.

"అదా! అది పానా పాయం బోర్డితే" తడుముకోకుండా చెప్పాడు మరిడయ్య.

"అపాయం, అంటే 'డేంజర్' అందుకేదాన్ని ఎర్ర రంగులో రాసారు. ఇదే వాళ్లకు ఫలితం తెలిసిందా" అన్నాడు శివయ్య నవ్వుతూ.

"అబ్బ సంపేత్తుండవు కదయ్యో శివయ్యో యిసేసాలు సెప్పమంటే" అన్నాడు మరిడయ్య ప్రాధేయపడుతూ.

"ఆఁ అలా అడిగావూ బాగుంది చెప్తా విను. నే నిక్కడికి వచ్చిన కొత్తల్లో ఒక నాడో గమ్మత్తు జరిగిందిలే. ఆ నాడేం జరిగిందంటే అప్పుడే తెల్లవారుతూ ఉంది. నే నేదో పుస్తకం చదువుతూ కూర్చున్నాను బయట. పడుచులు కొందరు పాలూ పెరుగూ తీసుకొని రైలుకట్ట మీదుగా పోతున్నారు నన్ను చూసి కిలకిలా నవ్వి 'పాలు కావాల్నా సిన్నోడా' అన్నారు. 'వద్దు' అన్నాను నేను ముక్తసరిగా.' 'పాలగిన్నెను కాచాల్సిన పన్లేదులే. వెచ్చగానే ఉంటాయి' అంది యింకొకతె. నే మాట్లాడలేదు. 'పెరుగు గట్టిగా కమ్మగా ఉంటుంది. వ్రేలుకూడ దిగదుకావాల్నా పడుచోడా!' అన్నారు ముసిముసి నవ్వుతూ. నేను ఉలకలేదు. పలకలేదు. ఎవరో కొత్త గుంటడల్లే ఉన్నాడే రంగి. బెల్లంకొట్టిన రాయిలా కూకున్నాడే' అంది మెల్లగా ఒకతె. 'ఆఁ అంతా పసోల్లే. రెండ్రోజుల్లో మన ఎంట పడడూ' అంటూ వెనక్కి తిరిగి చూస్తూ కిల కిల నవ్వుతూ వెళ్లారు వాళ్లు.

నేను చూసీ చూడనట్లు ఊరకుండిపోయాను. ఆ తర్వాత వాళ్లు వస్తూ పోతున్నప్పుడు ఏదో విధంగా రోజూ వెక్కిరిస్తుండేవారు. ఆరోజు ఎందుకో త్వరగా చీకటి పడిపోయింది. నాకు తలనొప్పిగా ఉంటే లాంతరు వెలిగించకుండానే లోపల పడుకొన్నాను. ఇంతలో ఉన్నట్టుండి ఓ గావుకేక వినిపించింది. అది స్త్రీ గొంతుక అని స్పష్టంగా తెలుస్తోంది. వెంటనే నేను అదరాబదరా పరిగెత్తి వచ్చి చూచాను. చీకట్లో సరిగ్గా కన్పించడంలేదు. అగ్గిపుల్ల గీచాను. "ఎవరది?" అన్నాను గంభీరంగా

నిశ్చయమైన
ఉపశమనానికి

దగు,
జలుబు మరియు ఫ్లూ నుండి
త్రిషూన్
మాత్రలు
సురక్షితమైన ఆయుర్వేద
ఔషధము

10 మాత్రలుగల స్ట్రిప్
ప్యాకింగ్‌లో సులభంగా
దొరుకుతాయి.

A ZANDU PRODUCT

3 BROTHERS/TEL

డా॥ సి. వి. కె. రావ్, B.A. (సెక్స్ స్పెషలిస్ట్)

వైద్య విద్వాన్ — వైద్యాచార్య

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, నరముల బలహీనత, నపుంసకత్వము, శుక్లనష్టము, శీఘ్రస్ఖలనము, సుఖ వ్యాధులకు మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్ ట్రావెలర్స్ బంగళా రోడ్, తెనాలి, ఫోన్ : 700

వేళలు : ప్రతిరోజు ఉదయం 8 గం.నుండి రాత్రి 9 గం.లవరకు

SUVARNA

“నేను బాబూ రంగిని” అంది వణుకుతూ. ‘రంగి అంటే’ అన్నాను విసుగ్గా. “అంటే... అంటే పాలదాన్ని బాబూ” అంది ఏడుపుతో. ఆమె కెదురుగా ఓ త్రాచుపాము పడగవిప్పి తోకమీద నిల్చోనుంది. “ఏమిది” అన్నాను అప్రయత్నంగా. ‘దొరా! రక్షించు దొరా! నీ కాడికీ వచ్చానుదొరా! చెడ్డదాన్ని దొరా” అంటోంది రంగి దుఃఖంతో. “అయితే” అన్నాను నేను కఠినంగా. “దొరా తెలియకుండ దారిలో తొక్కేసాను దొరా యీ పాముని. తరుముకొస్తూంది దొరా యీ తాచుపాము. నన్ను చమించు దొరా” అంటోంది రంగి నెత్తీ నోరూ మొత్తుకొంటూ.

“నాగన్నా విన్నావా పాపం పశ్చాత్తాప పడుతోంది వెళ్ళు నాయనా వెళ్ళు” అన్నాను నేను ఆప్యాయంగా. ‘అపాయం’ బోర్డు గాలికి అటూ యిటూ ఊగింది.

పాము పడగ ముడిచి సరసరా పాకుతూ వెళ్ళిపోయింది. రంగి పక్కకు తప్పుకొంది దండాలు పెట్టుతూ. ఆ తరువాత రంగి నన్ను ప్రాణదాతగా గుర్తించి ఎంతో గౌరవంగా పలుకరిస్తోంది. ఎన్నో ధర్మ సందేహాలు అడుగుతూ ఉంటుంది. దానికి నేను సమాధానాలు చెబుతూ ఉన్నాను కూడ.”

“ఆఁ రంగి అంత మారిపోయిందా?” అన్నాడు మరిడయ్య అప్రయత్నంగా. “గొప్పోళ్ళు బాబూ మీరు. మాలాంటి ఎదవలతో మాట్లాట్టమే మీకు ఎందుకు బాబూ” అంటూ కంట తడి పెట్టారు మరిడయ్య అతని అనుచరులు.

ఇంతలో యింజన్ కడుపు నీళ్లతో నిండింది. మరిడయ్య చేతులు కట్టుకొని “పాములుంటయ్యా బాబూ యిక్కడ” అన్నాడు వినయంగా.

“ఆహా లేకేం. కావలసినన్ని ఉన్నాయి. చలికాలంలో వెచ్చగా ఉంటుందని ఈ వాటర్ మిషన్‌కింద చుట్టి మెలికలు చుట్టుకొని పడుకొనుంటుంది. రాత్రిళ్ళు పాము బుసలు వినబడుతూనే ఉంటుందిగా. మరీ ఉక్కబట్టితే అదీ సూర్యోదయమైన తర్వాత ఒక్కోసారి బయటికొచ్చి ఎండలో ఎండిన కర్రలా పడుంటాయి. ఎండా కాలమైతే వాటర్ మిషన్ వెనగ్గా గుంటలా నిల్చిన నీటి దగ్గర వెల్లకిలా పడుకొనుంటాయి. వాటి కుబుసాలు గాలికి నీళ్లమీదపడి తేలుతూ పాములు నీళ్లలో ఈదుతున్నాయా అన్పిస్తూంటుంది” అన్నాడు శివయ్య.

‘పాములు మిమ్మల్నేం చేయవా దొరా’ అన్నాడొకడు ఆదుర్దాగా.

‘శివుని ఆజ్ఞలేందే చీమైనా కుట్టదుగా’ అన్నాడు శివయ్య నవ్వుతూ.

“వస్తాందొరా” అంటూ అందరూ రైలెక్కారు. ఇంజన్ గస పోసుకుంటూ కొండ చిలువలా, వాసుకి సర్పంలా భూదేవికి నమస్కారాలు పెట్టుతూ వెళ్ళసాగింది. ‘నాకూ ఏదైనా చెప్తూండు శివయ్య దొరా’అని ఎలుగెత్తి. అరిచాడు మరిడయ్య చేతులెత్తి. “అలాగే” అంటూ చేతులూపాడు శివయ్య.

అంతసేపు కోలాహలంగా ఉన్న ప్రదేశంలో క్రమక్రమంగా నిశ్శబ్దం ఆవరించింది. తిరిగి కీచురాళ్ల రొదలు ‘హోయి’మని చెవులో దూసుకొచ్చాయి. శివయ్య ఎవరో తన ఆత్మ బంధువు అమాంతం మాయమైనట్లు అలాగే నిలబడి చూడసాగాడు. చలిగాలి తగలడం మూలాన్నో మరి దేనికో కనుకొసల్లో రెండు కన్నీటి బొట్లు నిలిచాయి.

అప్పుడే చీకటి చెట్ల సందుల నుండి వెలుతురు కిరణాలు పొడచుకొస్తున్నాయి. ప్రాణ శక్తితో తకతక లాడే లేత ఆకులపై అరుణ కిరణాలు పడి తళతళా మెరిసి కందు జిగేలు మన్పిస్తోంది:

మెల్లగా వెనక తిరిగి చూసాడు శివయ్య. సన్నని తీగలల్లబడినగదిగా తయారు చేయబడ్డ స్థలమది. లోపల వాటర్ మిషన్ గుండెకాయలా ‘లబ్ డబ్’ మంటూంది ఆ తీగలకు తగిలించబడ్డ ‘అపాయం’తెల్ల బోరులో ఎర్రటి అక్షరాలతో అది గాలి కటూ యిటూ ఊగుతోంది. ఆ తీగల నీడలు లోపల గదిలోపడి చిత్రమైన అనుభూతిని కల్గిస్తున్నాయి. అంతలో ఆ గదిలో బుసబుస ధ్వనులు విన్పించాయి. ఉల్లిపొరల్లా గాలికటూ యిటూ కదులుతున్న పాము కుబుసాలు రెండు మూడు కన్పించాయి.

శివయ్య దృష్టి మళ్లీ వలలా అల్లబడ్డ తీగలమీదికి ప్రసరించింది. ఈవల తాను నిల్చున్నాడు. ఆవల గది లోపల తీగల నీడ. ఇది తన హృదయాన్ని ఆవిష్కరిస్తోందా? అన్పించింది. ఆకాశంలోని సూర్యరశ్మి దీని మీద పడడం వల్లనే గదా తన కిదంతా తెలుస్తోంది అనుకొన్నాడు ఈ సన్నని తీగలవల పొరలు పొరలుగా కృష్ణానదీ తరంగలా? గోదావరీ తరంగాలా? లేక తన మనసులోని పొరలా? పాము వదిలిన కుబుసాలా? ఈ గదిలో పలి నీడలు తన మనసులో నిల్చిన గత స్మృతుల వాసనలా? గతానుభవాల స్వర్ణానుభూతులా? అవి ఎప్పుడూ ఒకేలాగే ప్రతి బింబిస్తుంటాయేమో! అవును అవి గతస్మృతుల తాలూకు నీడలు. ఈ లోపలి యంత్రం నా హృదయమా? నా మనోసార భూతమైన హృదయమా? ఆ శబ్దం ఆ స్పందనం తనలోని ప్రాణ శక్తియేమో! అది నిలిస్తే తాను లేడా? అది చెడిపోతే తాను పిచ్చివాడౌతాడా? తనకుద్యోగం లేదా? ఏమో! ఎవరికి తెలుసు. గాలికి టపటపమంటూ తీగలకు తగిలించబడ్డ యీ ‘అపాయం’ తన సంగతేమని అడుగుతోంది మనస్సు పొరలకు అతుక్కోవడమే దాని కర్తవ్యమా? ఇది

నీళ్లనుంచి ఇంధనం

నీటిని ఇంధనంగా మార్చబోతున్నారు ఎం. ఐ. టి. (మేసచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ — అమెరికా) శాస్త్రజ్ఞులు. నీటిలో భాగమైన ఉదజని ఒక అద్భుత ఇంధనం. ఎం. ఐ. టి. పరిశోధకులు నీటిలోని ఉదజని, ఆమ్లజనివాయువులను విభజించటానికి అల్ట్రా వైలెట్ కాంతిని ఉపయోగించుకొంటున్నారు. అయితే ఈ ప్రక్రియ అంత బాగా పనిచేయటం లేదు. ఈకాంతిలో ఒక్క శాతాన్ని మాత్రమే ఇంధనంగా పరివర్తన చేయటానికి వీలుకలిగింది. కనుక, ఇందుకోసం హై ఫ్రీక్వెన్సీగల ఉదారంగు కాంతిని లేసర్ద్వారా జనింప చేశారు. ఒక బీకరులో నీటిలో ఉంచిన టిటానియమ్ డయాక్సయిడ్ క్రిస్టల్‌మీద ఫోకస్ చేస్తారు. ఒక ప్లాటినమ్ తీగగుండా నాలుగోవంతులోపు వోల్టు విద్యుచ్ఛక్తిని నీటిలోనికి పంపగానే దానిలోని ఉదజని, అమ్లజని బుడగలు, బుడగలుగా బీకరునుంచి బయటికి వచ్చేస్తాయి. ఈ పద్ధతిని ఇంకా అభివృద్ధిపరచి దీనిద్వారా విద్యుచ్ఛక్తి తయారు చేయవచ్చునని శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు.

లోకమా ? దానికిది సంకేతమా ? లేక ద్వారమా ? అనుభవానికి ఓ ద్వారమా ? ఇది మనస్సు పొరలు సడలనీయకుండ ప్రిదిలి పోకుండ ఉండాలంటోందా ? పాము కుబుసా ల్లాంటి, ఉల్లిపొరల్లాంటి యీ పొరలు విడిలిపోతే సుఖం లేదంటోందా? అది అపాయ మంటోందా ?

మనస్సు పొరలు ఎన్నో మరి ? ఎన్నని లెక్క పెట్టేది ? ఒక్కో పొరలో ఎన్ని స్మృతులు - ఎన్ని సుఖాలు - ఎన్ని దుఃఖాలు — ఎన్ని అనుభవాలు, ఈ పొరలు ప్రిదల కూడదే గానీ హృదయం బయట పడకూడదేగాని బయటపడితే మాత్రం ఆ జీవుడికి క్షోభ తప్పదు కాబోలు ! వేదన తప్పదు కాబోలు ! ఆ కుబుసం వదిలిన పాముకు సుఖంలేదు కాబోలు ! ఆ పొరలెంత దట్టంగా గాలి చొరనీకుండా ఉంటే జీవుడు లోకంలో అంత హుషారుగా తిరుగుతాడు కాబోలు !

అయినా పాము కుబుసం వదలకుండా ఉండగలదా ? పాత పొర వదలడం కొత్త పొర రావడం అనేది దాని స్వభావం కదా ! దాని కదేం చేస్తుంది! అది నిమిత్తమాత్రం !

ఏకాంతం

ఈ లోకంలో జీవి అనుభవంచేత పరిపక్వ మౌతున్నట్లు తోస్తోంది. అయితే యీ పాము తనలోని జీవుడా? ఆ పాముకు ఏ మాత్రం భయం లేదేమో ! దానికి అపాయం రాదేమో ! అదే దానికి పుట్టా ? అక్కడే మెలికలు చుట్టి పడుకొంటుందే మరి ? ఏమో ! ఏమో ! అనుకొన్నాడు శివయ్య కను కొలకుల్లో నిల్చిన కన్నీటి పొరలగుండ జల్లుగా కప్పిస్తున్న మిషన్ వెనక ఏర్పడ్డ చిన్న నీటిగుంటను చూడసాగాడు.

ఏకాంతంలో తనలో తానిలా ఊరికే తవ్వు కోవడం ఎందుకు ? అయినా తాను తవ్వు కొంటున్నాడా ? తానూరకే ఉన్నా తాను వద్దనుకొన్నా ఎవడో తవ్విపెడుతున్నాడు లోపల. అన్నీ చూపెడుతున్నాడు. వాడెవడో తనకంటె బలవంతుడిలా ఉన్నాడు.

శివయ్య ఇంకో రైలింజన్ రాకకోసం తపస్సు చేస్తూ కూర్చున్నాడు. అది రావడానికి యింకా కనీసం రెండు మూడు గంటలైనా పట్టవచ్చు. ఇంతలో ఏదో జ్ఞాపకాలు ఎంత వద్దనుకొన్నా కళ్లముందు గ్రీష్మంలో సాయం కాలపు ఎండలలో నీడల్లా కదలాడసాగాయి. తానీ మధ్య స్థిమితంగా ఉండలేకపోతున్నా డెందుకో? ఒంట్లో కులాసాగానే ఉంది. నాలుగురాళ్లు వెనకేసుకోనున్నాడు. జీవితం సాఫీగా సాగిపోతోంది. కాని... ఏదో పెద్ద గ్రంథం రచించి దానిపేరు మరచిపోయిన వాడులా ఏదో క్షోభను, వేదనను లోలోపల అనుభవిస్తున్నాడు. అది దుఃఖమా అంటే కాదు. ఒంటరితనం వల్ల భయమా అంటే అదీకాదు. కాదని తనకు ఖచ్చితంగా తెలుసు. అయితే యీ దీనత్వానికి, వైరాగ్యానికి అర్థ మేమి ? ప్రశ్నించుకొన్నాడు.

శివయ్యకు ఇంతలో ఏదో అస్పష్టమైన వాసనలు వాసనలుగా కాస్త రుచులుగా తగిలాయి. అరే ! ఈ వాసన ఎక్కడిది ? గుండెను తొలుచుకొంటూ గొంతులో దూరి చప్పరించనట్లుగా నాలుకకు తగిలి మెదడులో మెరుస్తోంది. ఎక్కడిదీ వాసన? ఎప్పుడో రుచి చూచిన వంటకంలా ఉంది. అందులో ఏదో వెచ్చదనం కూడా మిళితమైనట్లు తోస్తోంది. మాగిన దోసకాయ వాసనలిలా



వుండవె అనుకొన్నాడు శివయ్య. అదెదొ గతం తాలూకు అనుభవాన్ని జ్ఞాపకానికి తెస్తూన్నట్లనిపించింది. అవునవును! సరిగ్గా పదేండ్ల క్రితం తానీ వాసనను తొలి సారి పీల్చాడు. అది మళ్లీ యిప్పుడలాగే ఎలా గుర్తొచ్చింది చెప్మా! అవును, అసలీ అనుభవాలు అంతటితో కరిగిపోకుండా స్మృతి రూపంలో ఎలా నిల్చి వుంటాయో! అంటే ఏ జీవికిష్టమైన అనుభవాలు వాడు బయటి కెంత విముఖుడైనా అంత రాంతరాలలో యిష్టం గనక స్మృతిగా దాగివుంటాయి కాబోలు! అనుకున్నాడు శివయ్య అనాలోచితంగా.

ఆ అనుభవం వద్దనుకొన్నా శివయ్య లోపలివాడు చూపించ సాగాడు. శివయ్య కళ్లు తెరుచుకొనే ఉన్నాడు. మూగ టాకీ ఆరంభమైంది. మాటలు పాటలు ఎవడో లోపలివాడే చెబుతున్నాడు. శివయ్య ప్రేక్షకుడు. అదీ టికెట్టులేని ప్రేక్షకుడు. చూస్తున్నాడు శివయ్య. కదులుతోంది బొమ్మలు. శివయ్య కూడా అందులో ఓ బొమ్మ. కాని పిల్లవాడుగా కనబడుతున్నాడు. పుస్తకాల సంచి భుజానికి వేళ్లాడుతోంది ఓ పెద్ద భవనంపైన ఏదో రాసివుంది బహుశా అది ఏదో హైస్కూలయి ఉండవచ్చు.

ఓ తరగతిలో ఉన్నాడు శివయ్య. ఎవరో మాస్టారు కాబోలు వచ్చి కొన్ని పేర్లు చదివాడు. అందులో శివయ్య పేరు కూడా ఉంది. అతడు కొయ్య బొమ్మలా లేచి మాసారి ననుసరించాడు. అక్కడ ఓ గదిలో కొందరాడవాళ్లు అధునాతనంగా అలంకరించుకొన్న వాళ్లు గలగలా మాట్లాడేస్తున్నారు. వాళ్లొక్కొక్క పిల్లవాణ్ణి లోపలికి రమ్మని చేతులు, కాళ్లు, తల, నడుము కొలతలు తీసుకొంటున్నారు – ఒకావిడ పుస్తకంలో అవి వ్రాసుకొంటోంది.

అంతలో శివయ్య వంతు వచ్చింది. అతడే ఆఖరివాడులా వుంది. వాళ్లు తొందరపెట్ట సాగారు. "కమాన్ బోయ్" అందొకావిడ. శివయ్య బెరుగ్గా లోపలికెళ్లాడు. ఇంతలో ఒకావిడ తలచుట్టూ కొలత తీస్తూంటే మరొకావిడ వీపు కొలత తీస్తోంది. ముందొకరు వెనకొకరు. మధ్య శివయ్య. వాళ్లిద్దరూ పొడగరులు. పెద్దవాళ్లు. శివయ్య పిల్లవాడు. వాళ్ల స్తనాల మధ్య తన తల, వాళ్లు కొలత



మీలో ఎవరు పెళ్లికొడుకో, ఎవరు పెళ్లికూతురో తెలీడంలేదు సాములూ!

కనపడ్డంలేదని యింకొంత దగ్గరగా అది మేస్తూ కొలత తీస్తున్నారు. శివయ్యకు శ్వాస ఆడడంలేదు. వాళ్ల శరీరాల నుండి ఏదో సెంటు వాసనలతో బాటు మరేదో కొత్త వాసన తన ముక్కు యితః పూర్వం చవిచూడని వాసన తగలసాగింది. వాళ్లిద్దరకూ పెళ్లికాలేదేమో అనుకొన్నాడు శివయ్య. వాళ్లిద్దరూ తన అవస్త గుర్తించి తన్నింకా యిబ్బంది పెట్టసాగారు. శివయ్య తల రుబ్బుగుండులా తిప్పి బయట పెట్టాడు. ఒకావిడ చేయిపట్టిలాగి సరిగా నిలబెట్టింది. వాళ్లిద్దరేవో కూనిరాగాలు తీస్తున్నారు. అవేవో హిందీ పాటల్లా తోచింది శివయ్యకు. వాళ్లిద్దరిమధ్య శివయ్య అడకత్తెరలో పోక చెక్కె అయ్యాడు. వాళ్ల కొలత పని అయిపోయింది. శివయ్య వెళ్లిపోబోతున్నాడు ఆదుర్దాగా.

వాళ్లిద్దరూ కిలకిలా నవ్వుతూ చెరో రెక్క పట్టిలాగి ఆ బుగ్గా ఈబుగ్గా ముద్దులవర్షం కురిపించి చేతిలో గుప్పెడు చాకలెట్లు పెట్టి 'గుడ్‌బాయ్' అంటూ వీపుతట్టి పంపించారు. శివయ్యకు నవ్వాలో ఏడవాలో తెలియలేదు.

స్కూలు ఆవరణలో కొచ్చి చూసాడు. ఒక పిట్ట కన్పించలేదు. తిరిగి ఆ గదిలో వెళ్లాలంటే భయం వేసింది. కాని మెల్లగా పిల్లిలా వెళ్లిచూసాడు. వాళ్లెలా మాయమయ్యారో శివయ్యకు అంతుబట్టలేదు. బిక్కు బిక్కుమంటూ నిల్చుండి పోయాడు. వాళ్ల శరీరాల వాసనలు మళ్లీ మళ్లీ తగలసాగింది. బుగ్గలు తిమ్మిరెక్కిపోయాయి. లేత గడ్డి పూవుతో అలవోకగా స్పృశించినట్లుంది. సన్నని సంగీతం ఏదో వెచ్చదనం తలచుట్టూ మఫ్లర్ చుట్టుకొన్నట్లు చుట్టూ తిరగ సాగాయి.

మెల్లగా ఎట్లో యిల్లు చేరాడు. ఆ రోజంతా అదో లోకంలో శివయ్య ఊహలు విహరించసాగాయి ఆ రోజురాత్రి సరిగా నిదరబట్టలేదు. కలతనిద్దుర ఎవరో స్త్రీలు నగ్నంగా తిరుగుతున్నట్లు కలలు. మళ్లా అలాంటి కలలు గడచిన పదేండ్లలో తన కెప్పుడూ రాలేదు. ఆ సంఘటనైతే తాను మరిచిపోయాడుగాని ఆ వాసనలు, స్పర్శలు తన్నుపట్టి పీడించసాగాయి. వాళ్లు తన్ను గట్టిగా కౌగిలించుకొన్నట్లు ఎప్పుడైనా ఒక్కొసారి కలలు వచ్చేవి. తానెప్పుడో చదువుకొన్నాడు ఇంగ్లీషులో – 'సోమరిపోతు వాడి బుర్ర దయ్యాలకు నివాసం' అని అయినా తానిప్పుడేమీ ఊరకే ఉండడంలేదుగా ఏదో ఉద్యోగం చేస్తూనే ఉన్నాడు మళ్లీ ఒకటి తోచింది శివయ్యకు. ఏ మనిషి నిరాలోచనగా ఏ క్షణమూ ఉండలేడు. ఏకాంత మనేది హృదయ నిష తపెత సమాధ్యవస్థ చేత సాధింపదగిందేగాని బాహిర పరిస్థితుల చేతగాదని తెలుసుకున్నాడు. మరొకటి స్ఫురించింది శివయ్యకు. స్మృతులే స్వప్నాల రూపంలో వస్తాయని. మనోనిగ్రహంచేత దానిని తుడిచి పెట్టవచునని అది తనకు సాధ్యమా?

ఆ రోజు అనగా మరునాడు స్కూల్లో ఎవర్నో అడిగాడు.

"ఎవరువాళ్లు?"

"ఎవరు నీవు చెప్పేది?"

'అదే నిన్న వచ్చారే!'

'వాళ్లా! కాలేజీ గర్ల్స్'

'యిక్కడికొచ్చి ఎందుకలా చేశారు?'

'ఏం చేశారు?'

"అహ అది కాదు ఆ కొలతలు అవీ"

"వాళ్లకది పరీక్షట"

"ఎవరికి? వాళ్లకా? తనకా?" అనుకొన్నాడు శివయ్య, ఆ తర్వాత అతడేమీ అడగలేదు.

శివయ్య ఆలోచనల్లో పడిపోయాడు. తనకిప్పుడు ఇరవై ఐదేండ్లు దాటాయి. తానిప్పుడెంత కాముకుడో అంత విరాగి. కడచిన ఐదేండ్లుగా తనలో ఏదో వైరాగ్య భావన కమ్రకమంగా వేళ్ళు తన్నుకొంటోంది. ఒకప్పుడు తనకు స్త్రీ అంటే భయం. ఇప్పుడు భయం బదులు దుఃఖం చోటు చేసుకొంది. అదెలాంటి దుఃఖమో అంతు చిక్కడంలేదు. శివయ్య కొకటి స్ఫురించింది. భయంలోనే దుఃఖం - దుఃఖంలోనే సుఖం —

40 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

1975 76 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేనా పువ్వు పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి. 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/— లకే (Rs. 5/- only) తెల్పబడతాయి.

"DESTROYER"

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది. తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది. చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజి అదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8—00

UNITED COMMERCIAL CO,
(A. M. W. 8/75)
Beat No. 32, Flat Door 3884x
Ambala Cantt - 133001 (N. I.)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

ఏకాంతం

సుఖం అట్టడుగున దుఃఖం – మళ్ళీ అది పైకి తన్నుకోవాలంటే భయం అబ్బో! ఎంత వద్దన్నా వీటి చుట్టే తిరుగుతున్నాడే తాను. అసలు స్త్రీ అంటేఎవరు? పురుషుడంటే ఎవరు? అనేదో చిక్కుగా, విడదీయరాని సమస్యగా తోచింది శివయ్యకు.

అప్పుడు శివయ్యకు లీలగా ఒకటి తట్టింది. ఎప్పుడో చిన్నప్పుడు శివయ్య వాళ్ళ నాయనమ్మతో శివాలయంలో హరికథ కెళ్ళాడు. అక్కడ హరిదాసుగారు ఎవరి గురించో దీర్ఘంగా చెబుతున్నారు. ఆయనెవరో ప్రజాపతి అంట. మనుషులెవరూ పుట్టకముందు ఆయనొక్కడే ఉన్నాడంట ముందు. ఆయనకు చెప్పరానంత భయం వేసిందట. 'ఆయన దేవుడు కదా! ఆయనకేంది భయమేయటం?' అని అనుకొన్నాడు గాని అడగలేకపోయాడు. నాయనమ్మను అడగొచ్చు అడిగితే ఆమె విసుక్కొంటుందేమోనని ఊరుకొన్నాడు.

మళ్ళా హరిదాసు యిలా చెప్పకుపోతున్నాడు. "అలాగా ప్రజాపతికి భయం వేసింది. ఒంటరిగా ఉండలేక పోయాడు. ఆ భయం నుండే పుట్టుకొచ్చింది స్త్రీ. ఆమే మాయ. ఆమెను పెళ్ళాడాడు ప్రజాపతి. ఆమెతో ఒక్క మానవ రూపంతో తృప్తి చెందక అనేక జంతు రూపాలతో కలిసాడు. అట్లా పుట్టుకొచ్చినవే యీ సర్వ జంతుజాలాలు, మానవ రూపంతో మానవులైన మనం—" అంటూ యింకా ఏదో చెబుతున్నాడు. శివయ్య అప్పటికే మెల్లగా నిద్రలోకి జారుకొన్నాడు.

'అంటే మనిషి ఒంటరిగా ఉండలేడన్న మాట. అందుకే ఒంటరితనం చెడ్డదంటారు కాబోలు' ననుకొన్నాడు శివయ్య. ఏకాంతకోసమో తనకీ ఏకాంతం? అనుకొంటూ కళ్ళు నిర్వేదంగా మూసుకొన్నాడు.

ఇంతలో పెద్ద చప్పుడు విన్పించింది. ఎదురుగా ఏనుగు తొండమెత్తి ఘీంకరిస్తున్నట్టు సన్నని రైలింజన్ లోపల వెంకటేశం నిల్చొని "ఏమయ్యో శివయ్యా దొంగ నిద్దరోతున్నావా?" పోతులోరి లాగా యోగ నిద్దరోతున్నావా? అంటున్నాడు. శివయ్య అదరా బదరా లేచి కళ్ళు నులుముకొని లేచి నిలబడ్డాడు. పూనకం వచ్చిన వాడులా ఊగుతున్నాడు. అలాగే నీళ్ళు వదిలాడు యింజనికి.

వెంకటేశం శివయ్య చెవుల్లో నోరుపెట్టి ఓ గావుకేక పెట్టాడు. శివయ్య ఒళ్ళు జలదరించింది. రోమాలు నిక్కబొడుచుకొన్నాయి. లోకంలోకి వచ్చాడు. "ఓ వెంకటేశం! నీవా! ఏం చేస్తున్నాను నేను. నీళ్ళు వదిలానా? ఎందుకిలా నీరసించి పోయాను? నీవొచ్చి ఎంతసేపయింది? ఏమిటలా చూస్తున్నావు? నే నేమైనా పిచ్చిగా వాగానా?" అన్నాడు శివయ్య ఆదుర్దాగా.

"ఏంటయ్యో! యిలా డీలా పడిపోయావ్! ఏంటీ సంగతీ" అన్నాడు వెంకటేశం అనుమానంగా.

'ఆ ఏంలేదు వెంకటేశం రాత్రంతా నిద్దర పట్టలేదు' అన్నాడు సంజాయిషీగా.

"ఓయ్ శివయ్యా నీకోటి తెచ్చాను ఏంటో చెప్పకో చూద్దాం! చెప్పలేక పోయావో నేనడిగే ఓ కొచ్చిన్‌కి జవాబు సెప్తే యిస్తాను" అన్నాడు వెంకటేశం.

"ఎవరిచ్చారు? అది ముందుచెప్పు" అన్నాడు శివయ్య.

"ఆఁ సరేలే చెప్పేస్తా టేసన మాస్టరిచ్చిండు" అన్నాడు వెంకటేశం.

శివయ్య బుర్ర గోక్కొన్నాడు. తెలియ లేదు.

"ఉహూ ఓడిపోయావ్ యిప్పడు నా కొచ్చిన్ కి జవాబు చెప్పు" అన్నాడు వెంకటేశం.

"ఏమిటో అడుగు."

"శివయ్యా! యీాడ ఓ అర్ధరాత్రికాడ నీకు బయమెయ్యదో! దయ్యాలు తిరుగతా ఉంటాయంటనే" అన్నాడు వెంకటేశం.

"దయ్యం లేదు గియ్యం లేదు. మైదానాల్లో గాలి హోరుమని వీస్తుంది. చెట్ల కొమ్మలగుండా వెదురు గొట్టాలగుండా ఈలలువేస్తూ వీస్తూంది. కిటికీ తలుపులు కొట్టుకొంటుంది. తలుపు గొళ్ళె ఊగుతుంది. వాటర్ మిషను మనిషి అడుగుల చప్పుడులా లబ్‌దబ్ మంటుంది. 'అపాయం' బోర్డు గాలికి అటూ యిటూ ఊగి చప్పుడు చేస్తుంది. నీళ్ల పంపులో నుండి ఒక్కొక్క నీటి చుక్క టప్ టప్‌మని చిన్న నీటి గుంటలో పడి చెదిరే శబ్దం వినబడుతూంటుంది. ఇదంతా గాలి చేష్టలా? పట్టి పిరికి గుండె వాడికైతే అలాంటప్పుడు భయంవేసి ఎవరో పిలుస్తున్నట్టు అదేదో దయ్యం చేష్టలేనని

యీ హడావుడి అంతా దాని తాలూకు చేష్టలే నని అనుకొంటాడు. అసలు దీనికంతా మూలకారణం ఒంటరి తనమే. గాలీ అంతేకదా! మనిషిలాగా! అది ఒకచోట నిశ్చలంగా నిలవక పరిగెత్తుతూ మరో వస్తువును పలకరిస్తూ కదిలిస్తూ దానిచే శబ్దం చేయిస్తూ ఉంటుంది. అలా చేయకుంటే దానికీ భయమేమో! ఊరికే ఉండడం అనేది సృష్టి స్వభావం కాదు. ప్రళయంలో నిశ్చలంగా నిశ్శబ్దంగా ఉంటాయి సర్వమూ! మనిషి ఓ క్షణం ఒంటరిగా ఉండలేడు. అదే నిత్యమూ వినే శబ్దాలే. యిలాంటి ఏకాంత ప్రదేశాల్లో ఒంటరిగా వింటే అదీ అర్థరాత్రి వింటూంటే దయ్యాలున్నాయనే యనుకొంటాడు. అంతేగాని దయ్యం లేదు గియ్యంలేదు'' అన్నాడు శివయ్య గంభీరంగా.

''అబ్బ! అచ్చంగా బెమ్మంగారి తత్వాలు సదువుతున్నట్లే యుందయ్యా శివయ్యా! అయితే దయ్యాలని దడుసుకొనే పని లేదంటావ్! అదే సెప్పేదులే మరిడయ్య నీవు నిప్పులాంటోడివని. యిక నేనెళ్లాలి యిదిగో జాబు తీసుకో'' అంటూ యింజనెక్కాడు వెంకటేశం.

శివయ్య జాబు చేతిలో నుంచుకొనే దూరంగా బుస బుసమంటూ పాకుతూ వెళ్లిపోయే రైలింజన్ చూస్తూ నిల్చుండిపోయాడు. గుండెలో ఏదో వేడి నిట్టూర్పులు నేలపైన యింజన్ వదిలిన వేడి నీళ్ల ఆవిరిలా పైకి లేస్తోంది. పంపు నుండి పడే ఒక్కొక్క నీటి చుక్కల్లా కన్నీటిబొట్లు టపటప మని జాబు మీద పడసాగింది. ఆ సన్నని సవ్వడికి శివయ్యకు స్పృహ వచ్చింది తాను ఏడుస్తున్నాడని.

కళ్లు తుడుచుకొని జాబు చించి చదవసాగాడు.

''శివయ్యా! క్షేమం. క్షేమమని తలుస్తాను. ఇదివరకెన్నోసార్లు నీ మేనమామ కొండయ్య రావడం! నన్ను ప్రాధేయపడడం—నేను నీకు జాబు వ్రాయడం నీవు ససేమిరా ననడం జరిగిందే. మళ్లా వచ్చాడు నీ మేనమామ. మనిషి చాలా కుంగిపోయి ఉన్నాడు. మళ్లా పాతకధే. పార్వతి నిన్ను తప్ప మరొకర్ని ఒప్పడం లేదట. మరి నీ యిష్టం. నీవు ముఖం తిప్పేస్తావనీ తెలిసే మళ్లీ రాస్తున్నాను. నీవు గనక ఒప్పుకొంటే వెంటనే బదిలీ కూడా చేయమని అడిగాడు. చూస్తానన్నాను. దేనికీ నీ ఒప్పుకొంటే గదా! నీ అభిప్రాయం తెలుపు. ఆ తర్వాత పై మాటలు.''

ఇట్లు—నీ శ్రేయోభిలాషి
ఉ మా ప తి.

గుండె దడ దడ కొట్టుకోసాగింది వాటర్ మిషన్ లాగా. 'అపాయం' బోర్డు ఎండ పొడలకు తళ తళ మెరుస్తూ తెల్లబోయింది. తొండం పైకెత్తిన ఏలుగులా నల్లని నీళ్ల పంపు పెంపుడు జంతువులా కన్నీళ్లు కారుస్తున్నట్లనిపించింది. రైలు పట్టాలు దుఃఖంతో వంపులు తిరిగినట్లపించింది. అంతసేపు చుట్టూ తిరుగుతున్న కుక్కపిల్ల దాని అమ్మకోసం 'కుయ్ కుయ్' మని ఏడ్వసాగింది.

దుఃఖం సంతోషం రెండూ పెనవేసుకొన్నట్లయింది. అప్పుడే ముసక బారుతున్న చీకట్లో వాటర్ మిషన్ దగ్గరగా రెండు పాములు రాచుకొంటూ వెళ్లాయి. శివయ్య కాగితం కలం తీసుకొని యిలా వ్రాయసాగాడు.

''ఉమాపతి గారికి నమస్కారాలు. మీ దయవల్ల నాకీ ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం వచ్చిందని ఎలా తెలిసిందో నా మేనమామ పాపం వెతుక్కుంటూ వచ్చాడు. నాతో ముఖాముఖి మాట్లాడలేక మీతోనైనా నా శ్రేయస్సు గూర్చి మాట్లాడుతున్నందుకు సంతోషం. నేను మొదట అవివాహితుడు గానే ఉండిపోవాలని సంకల్పించాను. కాని పెళ్లి లేందే జీవితానికో పరిపూర్ణత లేదని తెలుసుకొన్నాను. జారిపోయిందన్న తాబేలు మళ్లీ చిక్కిందని పార్వతికి చెప్పమనండి.

భయాన్ని భయంగా అట్టి పెట్టి ధ్యానాన్ని ధ్యానంగా కొనసాగింతామంటే కుదిరేటట్లు లేదు. అది ఉంటే యిది సాగదు కాబోలు. ఎవరో మహాయోగులు అనుభవ రహితంగా కామాన్ని భయాన్ని అజ్ఞానాన్ని తుడిచిపెట్టి తత్వాన్ని దర్శిస్తారులాగుంది. అది నాచేత కావడంలేదు. భయాన్ని అనుభవంచేత మొదలంట కోసివేసి ధ్యానానికి దిగుతాను. అంతవరకు దానిలోని లోతులేమిటో నాకు బోధపడదు. సమాధి కుదరదులాగుంది. నిశ్చలత్వం లేకుండా పోతోంది. నిర్భయం చేత యోగులు మృత్యువును జయిస్తారు కాబోలు! ఆదిశంకరులంతటివారే జన్మతః కామాన్ని జయించినా వాదంకోసం అనుభవించిన తర్వాత మండన మిశ్రుని భార్యను గెల్చారని వింటున్నాం. కాబట్టి వివాహాని కొప్పుకొంటున్నాను.

ఏకాంతంలో కూర్చొని ఏదో వేదాంతం వల్లెవేస్తున్నా డనుకోండి. దేనికోసమైతే వివాహాన్ని ఓ సాధనంగా గ్రహిస్తున్నానో అందులోకూడ నేనెన్నో యేళ్లు నిలదొక్కుకోలేనేమో అన్పిస్తోంది. ఇక్కడికొచ్చిన తర్వాత నాలో ఓ విచిత్రమైన మార్పును నే గమనిస్తూనే ఉన్నాను. భగవద్గీతలో అంగాలను ఉపసంహరించుకొన్న తాబేలులా యింద్రియాలు ఉపసంహరించుకోవాలని ఉంది. అదే నా ధ్యేయం.

మీరు నన్ను క్షమించాలి. నాకు ఏకాంతంగా ఉండటం చిన్నప్పటినుండి అలవాటు పదిమంది మధ్యలో కూర్చున్నా నేను ఒంటరివాడినే. పట్టణ వాతావరణం, ఆ ఎలక్ట్రిక్ ట్రైన్ జీవితం నా ప్రకృతికి చుక్కెదురు. పెళ్లికి ఒప్పుకొన్నా బదిలీకి మాత్రం సుతరామూ ఒప్పుకోనని నా మనసు మారాం చేస్తోంది. ఇక్కడి వాతావరణం, యీ పరిసరాల్లో వ్యక్తులు, యీ అనుభవాలు నన్ను లో లోతుల్లోకి తీసుకు పోయాయి. ఒక యోగిలాంటి వాణ్ణి అయ్యాను కాని అచ్చంగా యోగినిమాత్రం కాను కర్మయోగి కావాలనుకొంటున్నాను. పెళ్లి చేసుకొన్నా యిక్కడే కాపురం పెడతాను. దీనికి నా

భూలోకం స్వర్గం కాదా!

మనసుంటే
మనుషులంతా ఒకటే!
మమతుంటే
మతములన్నీ ఒకటే!
కరుణుంటే
కులములన్నీ ఒకటే!
మనమంతా ఒకటే అనుకుంటే
అంతరాలు అంతరించి పోవా!
ఇది తెలుసుకుని మసులుకుంటే
ఈ జగం శాంతికి నిలయం కాదా!
అందరూ మనుషులే అనుకుంటే!
అసలీ జగమంతా కాగలదు, ఒకే కుటుంబం!
అబ్బ! ఎంత ఆనందంగా ఉందీ భావన
నిజంగా యీ భావనే నిజమైతే
ఈ భూలోకం, స్వర్గలోకం గాదా!
ఈ మనుషులే అనిమిషులు గారా!

—బొర్రా పాండురంగశాస్త్రి

WHEN NATURE FAILS

H New Super eight మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ) For Super Heihtness మీరూపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people.** వెల: బుడ్డి 1 కి (20 Tabs) Rs. 4-75. పోస్టేజి అదనం. 3 Phails (60 Tabs) Rs. 14-25. Postage free.

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్న వారైనట్లేమీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere **else in the world.** సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా నల్లనిదిగా మార్చేటట్లు చేస్తుంది. వెల:బుడ్డి 1కి Rs. 4 cnly. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 8 80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

M/S. VICTORIA COMMERCIAL COY,
A.M.W. (8/75) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

వారఫలం

—మహేష్

15-8-1975 శుక్రవారం మొదలు
21-8-1975 గురువారం వరకు

మేషం—: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వ్యాపారంలో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధు మిత్రులను కల్సుకుంటారు.

వృషభం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

మిధునం:— వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో అనవసరమైన ప్రయాస కలుగుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారిలో వాద ప్రతివాదాలు తగవు. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం :— మీ కార్యక్రమాలు హడావుడిగా

ఏకాంతం

మేనమామ ఒప్పుకొంటేనే పెళ్లి. మీరే మా యిద్దరిమధ్య మధ్యవర్తి. పెళ్లి పెద్దలు కూడ. తల్లీ తండ్రీ సర్వస్వమూ మీరే. మీరు నాపట్ల చూపిస్తున్న దయకు నేను సర్వదా కృతజ్ఞుణ్ణి"

ఇట్లు
భవదీయుడు -
శివయ్య.

వ్రాయటం పూర్తిచేసి ఒక్క నిట్టూర్పు వదిలాడు శివయ్య. అప్పుడే ఆవరిస్తున్న కారు చీకట్లను చీల్చుకొంటూ ఎగిసి ఎగిసిపడే సముద్ర కెరటాల మీదుగా ఆకాశలక్ష్మి ముఖ బింబంలా భూమాత నుదుటి తిలకంలా పూర్ణ చంద్రబింబం పైకి పొడుచుకొస్తోంది. ఎదురుగా నిల్చున్నాడు శివయ్య తదేకంగా చూస్తూ.

ఇంతలో పొలంనుంచి యింటికిపోతున్నారు రైతు దంపతులు. రైతుభార్య అతని వెనకగా నడుస్తూ "ఏడ దాసున్నాడో బావా! జాడ తెలిసి పోయిరావా!" అని వయ్యారంగా పాడుతూ పోతోంది రైతు భుజం వెనక చేతులువేసి రైతు హుషారుగా "రావోయి చందమామా మా వింతగాధ వినుమా!" అని చేయెత్తి ఆలాపిస్తున్నాడు.

"ఓహో! ఏనాటి పాటలివి? అనుకుంటూనే కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి. అప్రయత్నంగా 'పార్వతీ' అనుకొన్నాడు ఓసారి. 'నన్ను ఆ ఒడ్డుకు చేర్చు' అనుకున్నాడు మనసులో. అప్పుడొకటి స్ఫురిస్తోంది శివయ్యకి. 'జీవితంలో సూత్రాలు తెలియనక్కరలేదు. లోతులుచూడ నక్కరలేదు. తత్వాలు చదవ నక్కరలేదు. ఒక స్త్రీ ఒక పురుషుణ్ణి, ఒక పురుషుడు ఒక స్త్రీని జీవితాంతం అన్యభావాలకు తావీయకుండా అవిచ్ఛిన్నంగా బతికితే జన్మాంతరాల మీద అదేజీవుడిముక్తికి హేతువు' అన్పించింది.

ఒక్కసారి తల పైకెత్తి చూచాడు. ఓహో ఇన్నేళ్లుగా తానిక్కడ ఉంటున్నా చంద్రోదయం చూడలేదన్నమాట! ఇంత అందంగా ఇంత నిండుగా ఇంత గంభీరంగా చంద్రుడుదయించడం తన జీవితంలో తానేనాడైనా చూచాడా, అనుకొన్నాడు శివయ్య మనసులో.

వైద్యము

నత్తియుందా? బాగుగామాట్లాడుటకు డా. సూరత్‌కర్ "అంటిస్టామర్ సెట్టు" వాడండి. అనేకులు లాభపడ్డారు. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాసి, 50. Ps. Stamp జతచేసి పంపండి.

Ramakant Brothers,
480, Shanwarpeth, Poona-30.